## క్లుప్తంగా

### వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దుర్గారావు



ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడు దుర్గారావు

ఏలూరు టౌన్: ఏలూరు 15వ డివిజన్ వడ్డెరగూడెంలో వడ్డెర సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం నిర్వహించారు. వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా బత్తుల దుర్గారావు 672 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. దుర్గారావు ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వడ్డెర సంఘీయుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు, కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల, పార్టీ నాయకులు రమేష్ ఉన్నారు.

### 18న ఉపాధి హామీపై రాష్ట్ర సదస్సు

ఏలూరు (టూటౌన్): ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని, చట్టాన్ని పట్టణప్రాంతాల్లో అమలు చేయాలని, పని దినాలు పెంచాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 18న ఆర్‌ఆర్‌పేట కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు ఎంపీ శివదాసన్ ముఖ్య అతిథిగా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రధాన ఉపన్యాసకులుగా పాల్గొంటారని తెలిపారు. చేతివృత్తిదారులందరూ పాల్గొనాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, కోకన్వీనర్ ఆగొల్ల వెంకట కృష్ణారావులు కోరారు.

### వికలాంగుల చట్టం 2016ని అమలు చేయాలి

ఏలూరు (టూటౌన్): వికలాంగుల చట్టం 2016ని అమలు చేయాలని, వికలాంగుల పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు పట్టా మేరి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. వికలాంగులకు రోస్టర్ పాయింట్ 10కి కుదించాలని కోరారు. వికలాంగులకు వివాహంతో సంబంధం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రతి ఒక్కరికీ 35 కిలోల బియ్యం అందజేయాలని పేర్కొన్నారు. చదువుతో సంబంధం లేకుండా వికలాంగులకు ట్రై మోటార్ సైకిళ్లు అందించాలని, వివాహ ప్రోత్సాహకాలతోపాటు రేషన్ కార్డు, వివాహంతో సంబంధం లేకుండా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సంఘం జిల్లా కన్వీనర్ నరికిమిల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత



మహిళల సమస్య వింటున్న ఎమ్మెల్యే నాని



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన శ్రేణులతో తాయారు, ఎమ్మెల్యే నాని

- ఎమ్మెల్యే ఆళ్ల నాని
- వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన శ్రేణులు

ఏలూరు టౌన్: ప్రజారోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. 116వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఏలూరు 38వ డివిజన్‌లోని ఆర్‌ఆర్‌పేట ప్రాంతంలో నిర్వహించారు. 38వ డివిజన్ కార్పొరేటర్ తోట హేమమాధురి, పార్టీ నాయకులు తోట సుధీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? స్థానిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరాతీశారు. ఏలూరు మాజీ కోఆప్షన్ సభ్యులు, ఆర్‌ఆర్‌పేట శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొంపల్లి తాయారు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే నాని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికీ నాణ్యమైన, అత్యాధునిక వైద్య చికిత్సలు, సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లా వాసుల చిరకాల స్వప్నం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు సీఎం జగనన్న ఘనతే అన్నారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికీ ఆరోగ్య కార్యకర్త, వైద్యులు, నర్సులు వెళుతూ పరీక్షలు చేస్తూ రోగాలను గుర్తించి, వాటికి ఉచితంగానే మందులు ఇస్తున్నారని తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైతే ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్‌కు తరలించేలా చర్యలు చేపట్టారని చెప్పారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎంఆర్ పెదబాబు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, తహసీల్దార్ సోమశేఖర్, కార్పొరేటర్లు, పార్టీ నేతలు ఉన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవార్ల దర్శనం



కనకదుర్గమ్మవారిని దర్శించుకుంటున్న మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు



గాయత్రీ దేవి అలంకరణలో పవర్‌పేట శ్రీ అన్నపూర్ణమ్మ



పవర్‌పేట వాసుదేవాలయంలో గాయత్రీ దేవి అలంకరణలో రాజ్యలక్ష్మి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలో శ్రీదేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవార్ల ఆలయాల్లో ఉదయం నిత్యపూజలు, కుంకుమ పూజలు, శ్రీ లలితా సహస్రనామ పారాయణలు, శ్రీ దేవీ ఖడ్గమాల పారాయణలు నిర్వహించారు. పవర్‌పేటలోని కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో, పవర్‌పేట వాసుదేవాలయం ప్రాంగణంలోని రాజ్యలక్ష్మి, పత్తేబాద కనకదుర్గ ఆలయంలో అమ్మవార్లు సోమవారం గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎంఆర్‌సీ కాలనీలోని కనకదుర్గ అమ్మవారిని నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. తొలుత మేయర్ దంపతులకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం కమిటీ ప్రతినిధులు మేయర్ దంపతులకు అమ్మవారి ప్రసాదాలు అందచేశారు.

# బాల్య వివాహ రహిత రాష్ట్రానికి ప్రతిజ్ఞ

ఏలూరు (టూటౌన్): రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఆంధ్రప్రదేశ్‌ను బాల్యవివాహాల రహిత రాష్ట్రంగా రూపొందించేందుకు తమ వంతు కృషి చేస్తామంటూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్స్, స్టేక్ హోల్డర్స్, సిబ్బంది సోమవారం ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా బాల్యవివాహాల నిర్మూలన, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు తామంతా పని చేస్తామని అన్నారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని డీఎల్‌ఎస్‌ఏ భవన్ వద్దా ప్రతిజ్ఞ చేశారు.



ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు



వెంకటరావుపేటలో మాట్లాడుతున్న సీడీపీఓ

**బాల్య వివాహాలను నిర్మూలించాలి**

బాల్య వివాహాలను నిర్మూలించాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎ.పద్మావతి అన్నారు. స్థానిక వెంకటరావుపేట అంగన్‌వాడీ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ మౌనిక దేవి ప్రియాంక, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, కిషోర్ బాలికలు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఏలూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఏలూరు-1 సెక్టార్ తంగెళ్లమూడి యూపీ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో సీడీపీఓ పద్మావతి పాల్గొని మాట్లాడారు. సూపర్ వైజర్ బి.మంగకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మహిళాపోలీస్ ,ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, కిశోరబాలికలు, తల్లులు పాల్గొన్నారు.

**బాల్య వివాహాలు అరికడదాం**

ఏలూరు రూరల్: బాల్య వివాహాలు సమాజానికి ఎనలేని కీడు చేస్తాయని ఎంపీడీఓ బి.ప్రణవి అన్నారు. వెంకటాపురం పంచాయతీ సచివాలయం-3లో బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలపై ఆమె అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ జోషి, ఏఎన్‌ఎం కోట సునీత, సీహెచ్ రత్నం, పి.అనూష, రెడ్డి రామలక్ష్మి, రెడ్డి కళ్యాణి, జి.హేమ, ప్రమీల, సర్ణలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకం**

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని నవజీవన్ బాల భవన్ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక అన్నారు. మోతేవారి తోట సచివాలయంలో ఏలూరు పట్టణ సమైక్య సంఘ సభ్యులకు నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక, సంస్థ జోనల్ కోఆర్డినేటర్ డి.రజితలు మాట్లాడారు. కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ జి.రాజేశ్వరి, రిసోర్స్ పర్సన్స్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

దెందులూరు: ప్రజా సంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఏటా వైఎస్సార్ వాహనమిత్ర పథకంలో ఆటో డ్రైవర్లకు నగదు జమ చేయడం తాము ఎన్నటికీ మరువలేమని కొవ్వలిలో 90 మంది ఆటోడ్రైవర్లు అన్నారు. సోమవారం కొవ్వలి నీలయ్య సెంటర్‌లో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ ఆధ్వర్యంలో 90 మంది ఆటో డ్రైవర్లు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. థాంక్యూ సీఎం సర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము ఉన్నారు.

# రైతు సంక్షేమం సీఎం జగన్ ధ్యేయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం కొత్తపుంతలు తొక్కిందని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. సోమవారం శనివారపుపేట విశాల సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్మన్ కంది రంగబాబు ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని చెప్పారు. వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకూ ఏటా రూ.12 వేలు అందిస్తున్నారని వివరించారు. రూ.కోట్ల సబ్సిడీతో రైతులకు యంత్రాలు అందించారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు సరఫరాతోపాటు గిట్టుబాటు ధర కల్పించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని వివరించారు. శనివారపుపేట సహకార సంఘం ఏటా రూ.85 కోట్ల టర్నోవర్ చేయడం అభినందనీయమన్నారు. సొసైటీని మరింత అభివృద్ధి చేయాలని త్రిసభ్య కమిటీ సభ్యులు రంగబాబు, పల్లపోతు లీలాప్రసాద్, కొండేజ్ఞానేషులకు సూచించారు. మాజీ చైర్మన్ కిలారిశెట్టి బాచిని డీసీసీబీ డైరక్టర్‌గా నియమిస్తామన్నారు. కార్యక్రమంలో నగరమేయర్ షేక్ నూర్జహాన్ బేగం, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్‌బాబు, గుడిదేశీ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు గునుపూడి శ్రీనివాసరావు, అద్దంకి హరిబాబు, మదిర నిర్మల, నన్నపనేని భారతి, సుంకర చంద్రశేఖర్ హాజరయ్యారు. రైతులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో వసతుల కల్పనకు కృషి



బీరువా అందజేస్తున్న కేవీ సత్యనారాయణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తానని నగరానికి చెందిన ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారుడు, కళారత్న కేవీ సత్యనారాయణ హామీ ఇచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్‌కు అవసరమైన బీరువా, ఇతర వస్తువులను సోమవారం ఆయన కళాశాల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.గిరిబాబు మాట్లాడుతూ కేవీ సత్యనారాయణ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ సభ్యుడు ఎల్ వెంకటేశ్వర రావు, ట్రస్ట్ ప్రతినిధి ఎన్ జయంత్ సాయి, వైస్ ప్రిన్సిపాల్ కె.అజయ్ కుమార్, అధ్యాపకులు వి.వెంకటరావు, ఎం రాంబాబు, ఎస్ పరమేశ, ఎం కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# గాజాపై సైనిక దాడిని నిలిపివేయాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఏలూరు (టూటౌన్): పాలస్తీనాలో భాగమైన గాజాపై అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయేల్ సాగిస్తున్న మారణ హోమాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఏలూరులో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి జిల్లా పరిషత్ మీదుగా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీ నిర్వహించారు. అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి బద్దా వెంకట్రావులు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా పాలస్తీనా ప్రజలను స్వదేశంలోనే కాందిశీకులుగా మార్చి, నిరాశ్రయులను చేసిన అమెరికా యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాంతంలో ఉన్న ఆయిల్ నిక్షేపాలను కాజేయటానికి అమెరికా అనేక కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఇజ్రాయేల్‌ని అడ్డం పెట్టుకుని సైనిక దాడి సాగిస్తున్నదని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలను కూడా అమెరికా ,ఇజ్రాయేల్ ఉల్లంఘించాయని వారు ఆరోపించారు. పాలస్తీనా ప్రజలు స్వేచ్ఛ కోసం, తమ మాతృభూమిని కాపాడుకునేందుకు పోరాడుతున్నారని వివరించారు. ఇప్పటికైనా అమెరికా తన ఆక్రమణ దారీ విధానాలను మానుకొని ఇజ్రాయేల్ సైన్యాన్ని వెనక్కి పిలిపించాలని కోరారు. కేంద్రంలోని మోడీ-షాల ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు యర్రా శ్రీనివాసరావు, బి.భద్రం, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కాకి నాని, ఐఎఫ్‌టీయూ నాయకులు పల్లి గంగరాజు, ఎస్.నెహ్రూబాబు, కోరాడ అప్పారావు, పెద్దిశెట్టి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రూ.146 కోట్ల లబ్ధి



మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులను సత్కరిస్తున్న డ్వాక్రా సంఘాల ప్రతినిధులు

ఏలూరు టౌన్: మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, ఏలూరులోని డ్వాక్రా సంఘాల మహిళలకు ఆసరా, సున్నావడ్డీ పథకం, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా సుమారుగా రూ.146 కోట్లు చెల్లించామని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ఏలూరు 50వ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యుల సమావేశం ఎమ్మార్సీ కాలనీలోని నగరపాలక సంస్థ పాఠశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ల నాని నాయకత్వంలో ఏలూరు నియోజకవర్గంలోని 49,800 మంది డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు మేలు చేసేందుకు అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు విశేష కృషి చేస్తున్నామని తెలిపారు. నగరంలో 4,943 డ్వాక్రా సంఘాల ఉన్నాయనీ, వీటిలోని వేలాదిమంది సభ్యులకు బ్యాంకుల ద్వారా రూ.50 కోట్లు రుణాలు అందించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. 50వ డివిజన్‌లో 55 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని, వీటిలోని మహిళలకు సున్నా వడ్డీ, ఆసరా, చేయూత పథకాల ద్వారా రూ.70 లక్షలు లబ్ధి చేకూరిందని మేయర్ నూర్జహాన్ తెలిపారు. నవరత్నాలతోపాటు అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేశామని, పింఛన్లు అందజేశామని చెప్పారు. ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీల నేతలు కుట్ర పూరితమాటలు నమ్మి మోసపోవద్దని మహిళలకు సూచించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎంఆర్ పెదబాబు దంపతులను మహిళా సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్ భాస్కర్, సీఓ అర్చన, ఆర్‌పీలు కుమారి, మమత, వైఎస్సార్‌సీపీ నాయకులు గవరపేట నాయకుడు, మానుకొండ శ్రీను, బంగారమ్మ, పెదపూడి రాజు, లారీల శ్రీను పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

**ఏసీ బస్సులు..**

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 29 |
| డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్ | 22.15 | 32 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.00 | 38 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 34 |

**సూపర్ లగ్జరీ**

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.45 | 4820 | 14 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 18 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 29 |
| ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4802 | 27 |
| ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం | 21.00 | 4804 | 28 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 09 |
| ఏలూరు - విశాఖపట్నం | 12.00 | 4840 | 32 |
| ఏలూరు -తిరుపతి | 16.00 | 4830 | 31 |

## కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

| కూరగాయలు | కిలో ధర | | |
|---|---|---|---|
| టమాటాలు | 20 | అరటి కాయ (1) | 07-10 |
| వంకాయలు (గులాబీ) | 32 | చిక్కుడు కాయలు | 90 |
| వంకాయలు (కాంతులు) | 34 | చామదుంపలు | 38 |
| వంకాయలు (తెలుపు) | -- | ములక్కాడలు | 05-08 |
| బెండకాయలు | 16 | కంద | 50 |
| పచ్చిమిర్చి | 36 | బీట్‌రూట్ | 38 |
| కాకర కాయలు | 24-28 | కీరా దోస | 40 |
| బీరకాయలు | 26 | ఫ్రెంచ్‌బీన్స్ | 94 |
| క్యాబేజీ | 20 | అల్లం | 130 |
| క్యారెట్ | 40 | కొత్తిమీర (కట్ట) | 30 |
| దొండకాయలు | 20 | పాలకూర | 10 |
| బంగాళదుంపలు | 26 | చుక్కకూర | 10 |
| ఉల్లిపాయలు | 34 | తోటకూర | 10 |
| గోరుచిక్కుడు | 28 | గోంగూర | 06 |
| దోసకాయలు | 20 | పుదీనా | 05 |
| అనబకాయ (1) | 10-15 | క్యాప్సికమ్ | 80 |
| పొట్లకాయ(1) | 20 | చిలకదదుంప | 30 |
| | | నిమ్మకాయలు (డజను) | -- |

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి భరోసా

పెదపాడు: ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోందని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని ఏపూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె చెప్పారు. అనంతరం వైద్య శిబిరానికి ఆరోగ్య శాఖ చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, సీడీపీఓ ఎం సునీల్ రాజశేఖర్, స్థాని క నాయకులు బెజవాడ శేఖర్, నాగమల్లేశ్వరరావు, బెజవాడ నర్సింహరావుతో పాటు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ వీ శివయ్య, వీఆర్వో వెంటేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మెరుగైన వైద్యంతో ప్రజారోగ్యం భద్రం**

పెదవేగి : పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. సోమవారం మండలంలోని తాళ్ళగోకవరం స్థానిక నాయకులు గుత్తా ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తాతా రమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను ఆమె పరిశీలించి, శిబిరంలో మందుల కిట్లను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, సొసైటీ చైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాద్, గుత్తా ప్రసాద్, తాహసీల్దార్‌ఎస్ నాగరాజు , ఎంఈఓ2 అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ శాంతారత్నం, సచివాలయ కార్యదర్శి, డాక్టర్లు మాధవి, భాగ్యశ్రీ, ప్రత్యూష పాల్గొన్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో పేదలకు మేలు**

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ కామిరెడ్డి నాని అన్నారు. సోమవారం శ్రీరామవరం గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 468 మందికి వివిధ విభాగాల్లో వైద్య సిబ్బంది, వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను కామిరెడ్డి నాని పంపిణీ చేశారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి ఎస్‌ఏ కృపావరం, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, డీఎల్‌పీఓ ఏబీపీవీ లక్ష్మి, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, పార్టీ గ్రామ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసచౌదరి, పార్టీ నాయకులు కామిరెడ్డి బాలు, ప్రతాప్, వార్డు మెంబర్లు, వలంటీర్లు, గృహసారథులున్నారు.